

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 4 ఏప్రిల్ 2025


# మెడికల్, నర్సింగ్ కళాశాలల హాస్టల్స్

## నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



: సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి మెడికల్ కళాశాల, ఆందోల్ నర్సింగ్ కళాశాల లోని హాస్టల్స్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్య, ఆరోగ్య , ఇంజనీరింగ్ శాఖ అధికారులకు దిశ నిర్దేశం. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో డిఎంహెచ్వో , ఇంజనీరింగ్ అధికారులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, సంబంధిత శాఖల అధికారులతో వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు , నిర్మాణం పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్య శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంగారెడ్డి మెడికల్ కళాశాల ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో విద్యార్థుల వసతి గృహం నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదుల నిర్మాణం, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయ భవనాల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అందోల్ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణంతో పాటు విద్యార్థుల వసతి గృహం నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆందోల్ ను మెడికల్ హబ్ గా రూపొందించడంలో భాగంగా వట్పల్లి, కంకోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం పనులు వెంటనే పూర్తిచేసి ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, నిర్మాణ పనుల లో ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని , వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

# ఆహారపు సేఫ్టీ అధికారులు ఎక్కడ?

- మామూళ్ల కు ఢోకా లేదు
- శుభ్రతను గాలికి వదిలిన హొటల్ యాజమాన్యాలు
- వివరణకు ముఖం చాటేస్తున్న యాజమాన్యాలు
- అధికారుల స్పందన కరువు



మిగతా 8లో

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డికి

# శ్రీ అభయ సీతారామ కళ్యాణ మహొత్సవ ఆహ్వాన పత్రిక



కౌడిపల్లి మేజర్ న్యూస్: ఈనెల ఏప్రిల్ 6 వ తేదీ న మండల కేంద్రంలోనీ రామాలయంలో శ్రీరామ నవమినీ పురస్కరించుకొని జరగబోయే శ్రీ అభయ సీతారామ కళ్యాణ మహొత్స వానికి రావలసిందిగా ఆలయ కమిటి మరియు గ్రామస్థులు కలసి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి ఆహ్వాన పత్రిక తన క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుంట వస్తానని తెలినట్లు సంఘం సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్త, పోల నవీన్ కుమార్, జగన్ , మోతీలాల్ గౌడ్, రాజిపెట్ పాషా, తదితరులు పాల్గొన్నారు.


# బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ : జిల్లా కలెక్టర్ . మను చౌదరి

- పరిశుభ్రత పై సంతృప్తి
- కామన్ డైట్ మెనూ పాటించాలి
- ఐదవ తరగతి విద్యార్థులచే ముచ్చట్లు
- న్యూస్ పేపర్ చదవాలి
- పరీక్షలు జాగ్రత్తగా రాయాలి




మిగతా 5లో

# బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



మిగతా 4లో

# పిడుగుపాటుతో 20కి పైగా మేకల మృతి



సంగారెడ్డి మేజర్ న్యూస్: సదాశివపేట మండలం ఇశ్రితాబాద్ గ్రామ పరిధిలో గురువారం పిడుగుపాటు తీవ్ర విషాదాన్ని నింపింది. వెంకటాపూర్ చెరువు సమీపంలో లచ్చయ్యకు చెందిన 20కి పైగా మేకలు పిడుగుపాటుతో మృతి చెందాయి. ఈ ఘటన సమయంలో మేకల మేపడానికి వెళ్లిన లచ్చయ్య కూతురు అదృష్టవశాత్తు ప్రమాదం నుంచి బయటపడ్డారు. పిడుగు పడిన ప్రాంతానికి కొద్ది దూరంలోనే వర్షానికి తలదాచుకుంటున్న లచ్చయ్య కూతురుతో పాటు ఆమె అక్క కుమారులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అధికారులకు సమాచారం అందించడంతో, సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. మృత మేకల పరిహారంపై సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు కోరుతున్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా గాంధీ నియమితులై వంద సంవత్సరాలు అయినా సందర్భంగా
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా తోగుట మండల తోగుట గ్రామం లోని గాంధీజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లు అర్పించి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. తర్వాత తొగుట నుండి కాన్గల్ గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ గాంధీజీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బానిసత్వంలో మగ్గుతున్న భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చిందని అన్నారు.ప్రజలందరికీ సమానత్వం స్వేచ్ఛ ను ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశాడని ప్రజల హక్కులను కాలరాసి రాజ్యాంగాన్ని మార్చేసి మళ్లీ మనుధర్మ శాస్త్ర పాలన తేవాలని ప్రయత్నం చేస్తున్న బీజేపీ కుట్రలను తిప్పికొడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాజ్యాంగ పరిరక్షణకు పూనుకుంటారని మతోన్మాద శక్తుల కుట్రలను సాగనివ్వమని అన్నారు.ప్రజల హక్కులకు రక్షణ కల్పిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు.గాంధీజీ శాంతి బాబాసాహెబ్ అంబేద్కర్ సమతా సూత్రాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అగ్రవర్ణాల పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.అలాగే రాజ్యాంగ రక్షణకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీసుకువెళ్ళి రాజ్యాంగ పరిరక్షణకు నడుంకట్టాలని పిలుపునిచ్చారు అనంతరం మండల కేంద్రంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గంలోని పాలు మండలాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పార్టీ అధ్యక్షులు ఇందిరామ్మ కమిటీ సభ్యులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ యాత్ర



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్దశంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి మక్త లక్ష్మాపూర్ బూరుగుపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ యాత్ర నిర్వహించారు.. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్ మాట్లాడుతూ బిజెపి భారత దేశపు రాజ్యాంగాన్ని మార్చాలని పదేపదే ప్రయత్నిస్తున్నదని విమర్శించారు.. దేశంలో ప్రజాస్వామిక నియంతృత్వ పాలనను బిజెపి కొనసాగిస్తుందని బిజెపి పార్టీ విధానాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నారా గౌడ్.. దాచ సంగమేశ్వర్ రాజేందర్ గౌడ్ జనార్ధన్ సత్యనారాయణ ఆకుల శ్రీనివాస్ గోవిందరావు పేరుమాండ్లు గౌడ్ రోమాల సాయిలు నర్సింలు హరిప్రసాద్ రెడ్డి ఆయా గ్రామాలలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం ను సద్వినియోగం చేసుకోవాలి

## : కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 15 మార్చి 2025 నుంచి ప్రారంభించారు. రాజీవ్ యువ వికాసం 2025 సంవత్సరం కొరకు ఎస్సి. ఎస్టీ. బీసీ. ఇ. బి. సి. మానిటరీ ఈ డబ్ల్యు ఎస్ కేటగిరీలకు చెందిన య-వతీ యువకులు సంవత్సరానికి 2 లక్షల ఆదాయం(పట్టణ ప్రాంతంలో) లోపు ఉన్నవారు దరఖాస్తు రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదు. రేషన్ కార్డు లేని వారు మాత్రం ఆదాయం సర్టిఫికెట్ మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దరఖాస్తుదారులు... వ్యవసాయేతర పథకములకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరముల లోపు వయస్సు ఉండవలెను. వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరముల వయస్సు ఉండాలని సూచించారు.

1. రూ. 50 వేల లోపు రుణం - 100 శాతం రాయితీ, 2. రూ. 1 లక్ష లోపు రుణం - 90 శాతం రాయితీ 10% బ్యాంకు రుణం, 3. రూ. 1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం - 80 శాతం రాయితీ 20% బ్యాంకు రుణం, 4. రూ. 2 లక్షల నుండి 4 లక్షల రుణం - 70 శాతం రాయితీ 30% బ్యాంకు రుణం, 5. దరఖాస్తు. ఓ. బి. ఎం. ఎం. ఎస్. ఆన్లైన్ బెన్ ఫి షైసియరి. మేనేజ్ మెంట్ %డ% మానిటరీ సిస్టమ్. వెబ్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు వారి ఆన్లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మునిసిపల్ కార్యాలయం ప్రజాపాలన హెల్ప్ డెస్క్/సేవా కేంద్రము యందు సమర్పించవలెను. కొత్తగా దరఖాస్తు చేయదలుచుకున్న వారు కూడా మునిసిపల్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రం యందు పైన తెలిపిన డాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చును. అంతేకాకుండా ఆన్లైన్ యందు దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేది ఈనెల 14వరకు అని తెలిపారు.

లిదరఖాస్తు చేసుకొనుటకు కావలసిన డాక్యుమెంట్లు:-లి ఆధార్ కార్డు. రేషన్ కార్డు. లేదా ఆదాయం సర్టిఫికేట్. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికేట్. ట్రాన్స్పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్. వ్యవసాయ పథకముల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం. వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్. పాస్పోర్టు సైజు ఫోటోలు.

ఇంకా ఎటువంటి సందేహాలు ఉన్న మునిసిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజా పాలనా కేంద్రం లేదా హెల్ప్ డెస్క్ నందు సంప్రదించాలన్నారు.

# మాదిగలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలి

## ఎం ఆర్ పి ఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: మాదిగలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని మెదక్ జిల్లా ఎంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. మాదిగలకు సామాజిక న్యాయాన్ని కల్పించే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట రూపకల్పన చేయడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ మాదిగల త్యాగాలను గుర్తు చేస్తూ మాదిగలకు మరో నాలుగు మంత్రి పదవులు కేటాయించాలని ఆయన పేర్కొన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సానుకూలంగా నిర్ణయం తీసుకొని మాదిగలకు మంత్రి పదవులను ఇవ్వాలని కోరారు.

# ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం

## : బొల్లారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరమని కాంగ్రెస్ నాయకులు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని మున్సిపాలిటీలోని వార్డులలో కాంగ్రెస్ నాయకులతో కలిసి బొల్లారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, బొల్లారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ఆరు కిలోల సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరంగా మారనుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను స్థానికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ సీనియర్ నాయకులు, నవీన్ రెడ్డి, అమర్నాథ్, కాటారం శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జ్ దుర్మార్గమైన చర్య

## - రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్ మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూములను గుంజుకొని కాంట్రాక్టర్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు అమ్మాలనుకుంటున్న ప్రభుత్వ నిర్ణయం విరమించుకొని జీవవైవిధ్యాన్ని కాపాడాలి.హెచ్ సి యు భూములను కాపాడుకునే తరుణంలో విద్యార్థులు ఆందోళన చేస్తుంటే వారిపై విచక్షణ రహితంగా. దాడులు చేపిస్తు అక్రమ కేసులు బనాయిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాదుకు ఆక్సిజన్ అందించే అడవి కాపాడకపోతే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుంది.తమ యూనివర్సిటీ భూములను కాపాడుకునే ప్రయత్నంలో నిరసనలు చేస్తున్న చేస్తున్న విద్యార్థులను గుంట నక్కలు అంటూ ముఖ్యమంత్రి సంబోధించడం సబబేనా మీరు అధికారంలో ఉంటే ఒక మాట ప్రతిపక్షంలో ఉంటే ఒక మాటన రాజ్యాంగాన్ని చేత పట్టుకుని తిరుగుతున్న రాహుల్ గాంధీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరుగుతున్న హింసకాండ మీకు కనిపించడం లేదా మీ ముఖ్యమంత్రి చెప్పే బాధ్యత మీకు లేదా ఒకనాడు అదే యూనివర్సిటీ కి మీరు వచ్చి మాట్లాడిన మాటలను మరిచారా హెలిడే సమయాలలో బుల్డోజర్లతో యూనివర్సిటీలోకి చొరబడి హైకోర్టు వద్దన్నా వినకుండా అడవిని విధ్వంసం చేయడం సరికాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచి మైపాల్ తదితరులు ఉన్నారు.



# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మద్దూర్ ఎంపీడీవో సోమిశెట్టి రామ్మోహన్ పరిశీలించారు. పని ప్రదేశాలలో ఉపాధి కూలీలకు వాటర్ క్యాన్ లు, ఫస్ట్ ఐడి కిట్స్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ఉదయం వేళలోనే తొందరగా పనులు పూర్తిచేసుకుని వెళ్లాలని సూచించారు. ఎండ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అధికారుల సూచనల మేరకు కొలతల ప్రకారం పనులు పూర్తి చేసుకొని ఎక్కువ డబ్బులు వచ్చే విధంగా పనులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, ఆశా వర్కర్లు యశోద, కవిత, కనక లక్ష్మి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన మరియు ఎరువుల పురుగు మందుల డీలర్లకు శిక్షణ



రామాయంపేట మేజర్ న్యూస్ : రామయంపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో గల రామాయంపేట నిజాంపేట నార్సింగి చేగుంట మండలాలకు చెందిన విత్తన మరియు పురుగుమందుల డీలర్లకు విత్తన పురుగుమందుల చట్టాలపై నెలవారి నివేదికలను ఆన్లైన్ విధానంలో పొందుపరిచే పద్ధతిపై గురువారం నాడు రైతు వేదిక రామాయంపేట నందు శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఇన్చార్జి వ్యవసాయ సంచాలకులు రాజ నారాయణ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల పురుగుమందుల విత్తన చట్టాలకు అనుగుణంగా డీలర్లు విత్తన పురుగుమందుల వ్యాపారం చేయాలని అదేవిధంగా ఈ చట్టాలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించే క్రమంలో నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని విత్తన ఎరువులు పురుగు మందుల అమ్మకము మరియు నిలువ వివరాలను ఫార్మ్ డి మరియు అపెండిక్స్ బి రూపంలో వ్యవసాయ శాఖకు ప్రతి నెల అందజేయాలని ఈ నివేదికలను ఆన్లైన్లో లైసెన్స్ మేనేజ్మెంట్ సిస్టం నందు పొందుపరిచి నివేదికలను అందించాల్సి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నార్సింగి మండల వ్యవసాయ అధికారి యాదగిరి నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి వ్యవసాయ విస్తీర్ణాధికారి ప్రవీణ్ తోపాటుగా డివిజన్ పరిధిలో ఎరువుల మరియు విత్తనాల డీలర్లు పాల్గొనడం జరిగింది.

# ఇంద్రకరణ్ గ్రామ శివారులో గుర్తు తెలియని శవం



కంది సూర్య మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా, కంది మండలం, ఇంద్రకరణ్ గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైంది. శవం పూర్తిగా కుళ్లిపోయి ఉండడంతో మృతుడి గుర్తింపు కష్టతరమైంది. ప్రాథమిక సమాచారం మేరకు, మృతుడి వయస్సు సుమారు 30 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. శవంపై బ్లూ కలర్ డ్రాయర్, ఎరుపు రంగు మొలత్రాడు ఉండగా, కుడి చేతికి స్టీల్ కడెం ఉంది. మృతుడి ఎత్తు సుమారు 5 అడుగులు 5 అంగుళాలు. అయితే శరీరం దుర్వాసన విరజిమ్ముతూ పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో అతని ముఖాన్ని గుర్తుపట్టడం సాధ్యపడలేదు. గ్రామస్థుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న ఇంద్రకరణ్ ఎస్ఐ పోలీసు బృందంతో పరిశీలించారు. మృతుడి మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఇది హత్యా? లేదా సహజ మరణమా? అనే కోణంలో విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. ఎవరైనా ఈ మృతదేహాన్ని గుర్తించినట్లయితే ఇంద్రకరణ్ ఎస్ఐ (8712656747) లేదా సంగారెడ్డి రూరల్ సీఐ (8712656719) నెంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని జాలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఉమ్మడి మద్దూరు మండల తాజా మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జాలపల్లి గ్రామంలో చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందించాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ నాయకుల ముందస్తు అరెస్టులు




రామాయంపేట మేజర్ న్యూస్: చలో హెచ్ సి యు కార్యక్రమానికి తరలిన ఏబీవీపీ విద్యార్థి నాయకులను నిజాంపేట పోలీసులు ముందస్తుగా అరెస్టులుచేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూములను కాపాడేందుకు పోరాడుతున్న విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేయడం దారుణమన్నారు. క్యాంపస్లో 400 ఎకరాల భూమిని ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం దారుణమని ఇందిరమ్మ పాలనలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని ఆరోపించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై దమనకాండ ఆపాలని హెచ్ సి యు భూములను రక్షించాలన్నారు. విద్యార్థుల గొంతును నొక్కాలని చూస్తే, తెలంగాణలో ఆత్మగౌరవ ఉద్యమం మరింత మిన్నంటుతుంది! రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువత ఏకమై ప్రభుత్వంపై ప్రతిఘటన తప్పదు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని అన్నారు. దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ చెట్కూరి తిరుపతి, గొల్ల కురుమ సంఘం సభ్యులు మీసా ఐలయ్య, మీసా మల్లయ్య, చెట్కూరి శ్రీశైలం, వేల్పుల రాజు, ఆలేటి రవి, చెట్కూరి రవీందర్, చెట్కూరి యుగేందర్, ఆలేటి ఆంజనేయులు, ఆలేటి కుమార, ఆలేటి విప్లవ్ఆదిత్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సలాకపూర్ గ్రామ మసీదు కమిటీ ఎన్నిక



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని సలాకాపూర్ గ్రామ నూతన మసీద్ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మసీద్ కమిటీ అధ్యక్షుడిగా అహ్మద్ షరీఫ్, కార్యదర్శిగా ఎండి ఫయాజ్, సెక్రెటరీ ఎండి షాకీర్, సభ్యులు ఎండి మాస్యాద్దిన్, ఎండి సలీం, ఎండి ఇర్ఫాన్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సభ్యులుగా ఎన్నికకు సహకరించిన ముస్లిం సోదరులందరికీ పెద్దలకు చిన్నారులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మసీద్ అభివృద్ధి మదర్స అభివృద్ధి ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం




రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని బచ్చరాజ్ పల్లి గ్రామంలో గురువారం మల్లారెడ్డి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గట్టు ప్రశాంత్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ,షుగర్, థైరాయిడ్, మొదలగు వైద్య పరీక్షలు నిర్వహించి గ్రామంలోని సుమారు 200 మందికి ఉచిత టాబ్లెట్లు అందించారు. అవసరమైన వారికి 60 మందికి పైగా చెవి ముక్కు,గొంతు,థైరాయిడ్, గర్భసంచి, శరీర సంబంధ వ్యాధులకు గాను ఉచితంగా ఆపరేషన్ చేయించడానికి వీలుగా మల్లారెడ్డి హాస్పిటల్ వారి ఉచిత బస్సు ప్రయాణం ఉచిత ఆపరేషన్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్రమంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాములు, మల్లారెడ్డి హాస్పిటల్ బృందం డాక్టర్ అఖిలేష్,భవ్య,స్టాఫ్ నర్స్ లు అరుణ,ప్రవణి,ఫార్మా అంకిత,మార్కెటింగ్ మేనేజర్ ఎండి.మహమ్మద్,నాగప్ప, గ్రామస్తులు అంజయ్య,నక్క రవి,బోడపట్ల శ్రీనివాస్, హంసమ్మ,పాల్గొన్నారు.

# ప్రతి పేదవారికి సన్న బియ్యం అందించమే లక్ష్యం : ఆరోగ్య శాఖ మంత్రి దామోదర

## ● సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించాన మంత్రి

## ● త్వరలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు



అందోల్ మేజర్ న్యూస్: రేషన్ బియ్యం పంపణీలో మార్పు తీసుకోచ్చి, పోషక విలువలు కలిగిన నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా గురువారం జోగిపేటలో ని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు తూకం వేసిన సన్నారకం బియ్యాన్ని అందజేశారు. మంత్రి దామోదర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా పౌష్టికాలతో కూడిన ఎఫ్ఆర్ కే సన్న రకం బియ్యం ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున 1,81,686 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రతినెల సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో చౌక ధరల దుకాణాల ద్వారా నాసిరకం బియ్యం సరఫరా జరిగేది అని ఆ బియ్యాన్ని ప్రజలు ఎవరు తినేవారు కాదన్నారు. దీంతో నాసిరకం బియ్యం రీసైక్లింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సన్నధాన్యానికి క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇవ్వడంతో పాటు రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డులను అందిస్తామని, కార్డులో కొత్తగా పేర్లను నమోదు చేసి, వారికి కూడా సన్న బియ్యాన్ని అందిస్తామన్నారు. అనంతరం మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి, డిసిసిఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సివిల్ డీఎం అంబదాస్ రాజేశ్వర్, ఆర్డీవో పాండు,మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, డీఎస్ పీ సత్తయ్య గౌడ్, సీఐ అనిల్ కుమార్, తహశీల్దార్ విష్ణు సాగర్, ఉప తహశీల్దార్ మధుకర్ రెడ్డి, మాజీ ఎఎం సీ చైర్మన్ పద్మనాభ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు ఎస్.సురేందర్ గౌడ్, రంగ సురేష్, ఆకుల చిట్టిబాబు, ప్రవీణ్ కుమార్, ప్రదీప్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు డాకురి వెంకటేశం, రాజిరెడ్డి, శివరాజ్, మార్కెట్ సెక్రెటరీ సునీల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**-నెలలోపు ఇండ్లకు దరఖాస్తుల స్వీకరణ:**

కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు అర్హులైన వారికి ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు. ఇందుకోసం మరో నెలలోపు ఇండ్ల దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, ఇల్లు లేని వారందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇండ్ల మంజూరులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పార్టీలకతీతంగా అర్హులైన వారి కొందరికి అందిస్తామని ఆయన హామీని ఇచ్చారు. ఇండ్ల జాగాలు లేని వారు కూడా స్థలాలు అందించి, ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. అంచలంచెలుగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసుకుందామని ఆయన తెలిపారు.

**-సమన్వయంతో పక్కగా సన్న బియ్యం పంపిణీ జరగాలి**
**: కలెక్టర్ వల్లూరి క్రాంతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతం కోసం రేషన్ డీలర్లు, పౌరసరఫరాల, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పంపిణీ పారదర్శకంగా జరిపించాలన్నారు.

జిల్లాలో 846 చౌక ధరల దుకాణాల ద్వారా 3.78 లక్షల కార్డులకు, 12 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలో నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# ప్రోటోకాల్ విస్మరించిన అధికారులు

సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్: సంగారెడ్డిలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినప్పటికీ, అధికారుల అనూపస్థితి విమర్శలకు తావిచ్చింది. బహుజన ఆత్మగౌరవ ప్రతీక, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య గారి జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ పాల్గొన్న వేడుకల్లో ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ మాత్రం కనిపించకపోవడం గమనార్హం.ప్రభుత్వ స్థాయిలో అధికారికంగా నిర్వహించిన ఈ వేడుకకు సంబంధిత అధికారులు హాజరుకాకపోవడం ప్రోటోకాల్ ఉల్లంఘనగా పరిగణించబడుతోంది. ఇది కేవలం సమాచార లోపమా? లేక మరేదైనా కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలో గౌడ సంఘం నాయకులు, స్థానిక బహుజన సంఘాల ప్రతినిధులు అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, "రైతాంగ పోరాట యోధుడి జయంతి వేడుకలను ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేయడం బాధాకరం. అధికారికంగా నిర్వహించే కార్యక్రమాల్లో హాజరయ్యే బాధ్యత




వారికి ఉంది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారుఅధికారుల గైర్హాజరు వివాదాస్పదంగా మారిన వేళ, దీనిపై ప్రభుత్వం స్పందించి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు.

# బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్: సంగారెడ్డిలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. దొరల దురాగతాలకు వ్యతిరేకంగా తిరగబడి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని సంగారెడ్డి టౌన్లో ఘనంగా నిర్వహించారు.కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి, స్థానిక కురుమ సంఘం ముఖ్య నాయకులు పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "దొడ్డి కొమురయ్య భూమికోసం, హక్కుల కోసం పోరాడి, తన ప్రాణాలను అర్పించారు. ఆయన త్యాగం మనందరికీ స్ఫూర్తిదాయకం. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ఆయన బలిదానం ఎప్పటికీ సజీవంగా ఉంచుతుంది" అని పేర్కొన్నారు.కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ, "భూమిపుత్రుల హక్కుల కోసం పోరాడిన వీరయోధుల త్యాగాలను గుర్తుంచుకోవడం మన బాధ్యత" అని అన్నారు. స్థానిక కురుమ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున ప్రజలు ఈ వేడుకలకు హాజరై ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారి జగదీశ్వర్ కుమ్మ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కార్యదర్శి తాటిపల్లి పాండు రమేష్ గౌడ్ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి బీరయ్య యాదవ్ మాజీ జెడ్పిటిసి పైతర సాయికుమార్ గౌడ్ భూమయ్య గౌడ్ గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షలు పడే విధంగా కృషి చేయాలి
## పోలిస్ కమీషనర్.అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్ కోర్టు మరియు స్పెషల్ ఫోక్సో కోర్టు నూతన పిపి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆత్మ రాములు గురువారం రోజున సిపి అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆయనను అభినందించి, ఫోక్సో మరియు మహిళలకు సంబంధించిన కేసులలో హత్య కేసులలో నేరస్తులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని అన్నారు. కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు.

# మాజీ మంత్రి హరీష్ రావు కలిసిన
## కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రాపురం మేజర్ న్యూస్: మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ నియమించినందుకు ధన్యవాదాలు తెలిపిన ఆదర్శ్ రెడ్డి , భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి .నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అని హరీష్ రావు వారి తో అన్నారు.

# నీళ్ల కోసం మరో ఉద్యమం
**- దుబ్బాక కు నీళ్లు ఇవ్వక పోతే హైదరాబాద్‌కు**
**వెళ్లే మల్లన్న సాగర్ జలాలను అడ్డుకుంటాం : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: రైతులు గోస పడుతుంతే నిమ్మకు నీరెత్తినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కెసిఆర్ హయాంలో తాము ప్రాజెక్టులు ప్రధాన కాలువలు నిర్మిస్తే.కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఉప కాలువలు కూడా నిర్మించడం లేదు. ఏడాది కాలంగా కాలువలు నిర్మించి నీళ్లు అందించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు మూలంగా తాము సర్వం కోల్పోయామని మా కడుపు నింపిన తర్వాతే బయటకు నీళ్లు తీసుకెళ్లాలని లేని పక్షం లో మల్లన్న సాగర్ వద్ద గోదావరి జలాలను అడ్డుకుంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. దుబ్బాక మండలంలోని పెద్ద గుండవెల్లి లో అధికారులు రైతులతో కలిసి సాగునీటి వ్యవస్థ ను పరిశీలించారు. బుల్లెట్ వాహనం మీద కుంటలకు చెరువులకు కాలువల వెంట కలియ తిరిగారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మల్లన్న సాగర్ నిర్మాణం మూలంగా తమ గ్రామాలు కోల్పోవడం తో పాటు రోడ్లు దెబ్బతిన్నాయన్నారు.మా దగ్గర వెంటనే కాలువలు పూర్తి చేసి దుబ్బాక నియోజకవర్గ రైతంగానికి నీళ్లు ఇవ్వాలని లేని పక్షంలో హైదరాబాద్ వెళ్లి మల్లన్న సాగర్ నీళ్లను అడ్డుకుంటామన్నారు. రైతులకు నీళ్లు ఇవ్వని పక్షం లో తెలంగాణ ఉద్యమం తరహా మరో ఉద్యమం నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు.పెద్దగుండ వెల్లి పరిసర గ్రామాలకు ఎల్లారెడ్డి పేట నుండి ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. సన్న బియ్యం కార్యక్రమం అంటూ కొబ్బరికాయలు కొడుతున్న కాంగ్రెస్ నాయకులకు రైతుల బాధలు పట్టవా అని విమర్శించారు. తాము అధికారం లోకి వొస్తే వెంటనే కాలువలు పూర్తి చేసే వారమన్నారు.

# సంపన్నుల బియ్యం పేదలకు పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీ ఘనత

## : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి

◆ జోగిపేట గంజి మైదానంలో సన్న బియ్యం పంపిణీ నీ ప్రారంభించిన మంత్రి. ◆ చౌక ధరల దుకాణల ద్వారా పౌష్టికాలతో కూడిన నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ. ◆ మార్కెట్ కమిటీ మైదానంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన మంత్రి.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....సంపన్నులు తినే సన్న రకం బియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా రాష్ట్రంలోని నిరుపేద ప్రజలందరికీ పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం జోగిపేట గంజి మైదానంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో చౌక ధరల దుకాణాల ద్వారా నాసిరకం బియ్యం సరఫరా







జరిగేది అని ఆ బియ్యాన్ని ప్రజలు ఎవరు తినేవారు కాదన్నారు. దీంతో నాసిరకం బియ్యం రీసైక్లింగ్ జరిగిందని ప్రాంతాలకు అమ్ముకునేవారని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సన్నధాన్యానికి క్వింటాల్కు రూ. 500 బోనస్ ఇవ్వడంతో పాటు రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల వద్ద స్వర్ణ బియ్యం క్వింటాలకు రూ. 500 బోనస్ చెల్లించి సేకరించిందన్నారు. సేకరించిన ధాన్యాన్ని మర ఆడించి రాష్ట్రంలోని చౌక ధరల దుకాణాల ద్వారా లబ్ధిదారులు పంపిణీ చేసే పథకాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయాణించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా పౌష్టికాలతో కూడిన ఎఫ్ ఆర్ కె సన్న రకం బియ్యం ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున 1,81,686 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రతినెల సరఫరా చేస్తున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో 846 చౌక ధరల దుకాణాల ద్వారా 78,728 తెల్ల రేషన్ కార్డులు,, 26,115 అంత్యోదయ కార్డులు,100 అన్నపూర్ణ కార్డుల ద్వారా ప్రతినెల 12,32,274 లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలో నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని పౌష్టికాలతో కూడిన సన్న బియ్యం తిని ఆరోగ్యవంతంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతం కోసం దేశం డీలర్లు పౌరసరఫరాల రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాస ప్రయాసలకు ఓర్చి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ బియ్యం పంపిణీ వల్ల నిరుపేద ప్రజలకు సంపన్నుతిని సనరకం బియ్యం అందడంతో పాటు రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అందరు మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి పౌరసరఫరాల శాఖ డిఎం రాజేశ్వర్ అంబదాస్ ఆర్డీవో పాండు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ : జిల్లా కలెక్టర్ . మను చౌదరి

## – పరిశుభ్రత పై సంతృప్తి – కామన్ డైట్ మెనూ పాటించాలి
## – ఐదవ తరగతి విద్యార్థులచే ముచ్చట్లు – న్యూస్ పేపర్ చదవాలి
## – పరీక్షలు జాగ్రత్తగా రాయాలి







సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని ఇస్లామియా కళాశాలలో కొనసాగుతున్న తెలంగాణ ఆల్పసంఖ్యాకుల బాలికల గురుకుల పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి గురువారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గురుకుల ప్రాంగణంలోని తరగతి గదులను, భోజనశాలను, వంటశాలను, డార్మెటరీని తనిఖీ చేశారు. బాత్రూం టాయిలెట్స్ ని కూడా తనిఖీ చేసి పరిశుభ్రత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో కామన్ డైట్ మెనూ పాటించాలని తప్పకుండా పాటించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు.ఐదవ తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. రోజు న్యూస్ పేపర్ చదవాలని తెలిపారు. తరగతి గదిలో ఉపాధ్యాయులను ప్రశ్నలు ఎక్కువగా అడగాలని సూచించారు. రాబోయే పరీక్షలకు విద్యార్థులు తీసుకొనవలసిన తగు జాగ్రత్తలు, సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సలీం, ప్రిన్సిపల్ శ్రీవాణి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాధికారి



మద్దూరు/మేజర్ న్యూస్: మండల కేంద్రంతో పాటు మండలంలోని రేబర్తి గాగిలాపూర్ గ్రామాలలోని పాఠశాలలను జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి సందర్శించి విద్యా సంవత్సరం క్యాలెండర్ అమలు విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు బోధిస్తున్న విద్యా విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థి అభ్యున్నతి కోసం కృషి చేయాలన్నారు. విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు సమిష్టిగా పనిచేసి పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక క నుండే సమావేశాలు ప్రారంభం..! ప్రభాకర్ దుబ్బాక ఎలా ఉంది

– త్వరలో దుబ్బాక నియోజకవర్గ సమావేశం నిర్వహిస్తా

ఎమ్మెల్యే తో తెలంగాణ ప్రధాత తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆత్మీయ పలకరింపు



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: ఎం ప్రభాకర్ ఎలా ఉన్నావు... బాగున్నావా... మన దుబ్బాకలో ఎం నడుస్తుంది. ప్రజలు ఎలా ఉన్నారంటూ తెలంగాణ ప్రధాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ దుబ్బాక ఎమ్మెల్యే తో కొత్త ప్రభాకర్ రెడ్డి తో ఆత్మీయంగా ఆరా తీశారు. బుధవారం ఎర్రవెల్లి లోని ఫామ్ హౌస్ లోని నివాసం లో ఉమ్మడి మెదక్ జిల్లా లోని ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీ లు మాజీ ఎమ్మెల్యే లతో బి ఆర్ ఎస్ ప్లినరీ సమావేశం గురుంచి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు. వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు తో పాటు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఇతర ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసేపు కెసిఆర్ ప్రభాకర్ రెడ్డితో మాట్లాడారు.దుబ్బాక నియోజకవర్గం లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సార్ మీతో మా దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉంది మిమ్మల్ని కలవాలని మా నియోజకవర్గ బి ఆర్ ఎస్ శ్రేణులు వెయ్యి కళ్ల తో ఎదురు చూస్తున్నారని ప్రభాకర్ రెడ్డి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లారు ప్రభాకర్ ఇంతకు ముందే నువ్వు అడగావు నీకు మాట కూడా ఇచ్చినానని, రాష్ట్రం లోనే మొదటి నియోజకవర్గ సమావేశం ప్లినరీ తర్వాత మన దుబ్బాక వారితోనే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ప్లినరీ బహిరంగ సభకు దుబ్బాక నియోజకవర్గం నుండి 15 వేల మంది ని తరలించి విజయవంతం చేయాలని కెసిఆర్ కోరారు.

# 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు సమర్పించాలి

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ఈనెల 14వ తేదీ వరకు ఆన్లైన్లో రాజీవ్ యువికాసం కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు దరఖాస్తు పత్రాలతో పాటు ధృవీకరణ పత్రాలను కలిపి కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని మరియు నిరుద్యోగులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాంప్రసాద్ ప్రకటనలో తెలిపారు.

## హేచ్ సి యు లో భూముల ఆక్రమన ఆపాలి : సిపిఎం మండల కార్యదర్శి నవీన్

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: ఆక్రమించుకుంటున్న భూములను కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా దుబ్బాక మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ హైదరాబాదులో సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను కార్పొరేట్ సంస్థలకు వేలం వేయాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూముల్లోకి అర్ధరాత్రి దొంగల దూరి యూనివర్సిటీలో వందల బుల్లోజర్ల పెట్టి నేలను చదను చేయాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తీరు సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద నాయకుల మీద నిర్బంధం పెరిగిందని విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక మాయ మాటలు చెప్పి ఇప్పుడు అధికారం చేపట్టినాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు విశ్వవిద్యాలయ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవరిస్తుంది



అన్నారు. ఇప్పటికైనా విశ్వ విద్యాలయానికి చెందిన భూమిని అమ్మకానికి పెట్ట వద్దని యూనివర్సిటీ అభివృద్ధికి వినియోగించాలని కోరారు. అదేవిధంగా నిన్న నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం పార్టీ నాయకుల మీద విద్యార్థి సంఘాల పెట్టిన కేసులను వెంటనే ఉపరించుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సాధిక్ నాయకులు ప్రశాంత్ శ్రీనివాస్ గౌడ్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మండల పరిధిలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 23మంది లబ్దిదారులకు 12 లక్షల 500, రూపాయలు చెక్కులు పంపిణీ చేశారు అనంతరం దొబ్బకుంటలో సన్న బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చెర్మన్ Y. ప్రభు, ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్, మాజీ ఎంపీటీసీ నర్సింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీ కిషన్ నాయక్, డైరెక్టర్ సోమ్లా, జనరల్ సెక్రెటరీ G.నర్సింలు, కాంగ్రెస్ నాయకులు, నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, నాగేష్ నాయక్, గోపాల్ యాదవ్ నాగరాజ్, మోహన్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర
## ప్రజలందరూ భాగస్వాములు కావాలి : శ్రీనివాస్ రెడ్డి,సుదర్శన్

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: భారత రాజ్యాంగం పరిరక్షణ మనందరి బాధ్యత దేశ ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరుతూ గురువారం కుకునూరుపల్లి మండల పరిధిలోని రాయవరం గ్రామం నుండి మొదలైన జైబాపు,జైభీమ్,జైసంవిధాన్,అనే నినాదంతో పాదయాత్ర ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఇంచార్జ్ గజ్జవెల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో రాయవరం నుండి ప్రారంభమై పిటి వెంకటాపూర్ ఎల్లాయిగూడా గ్రామాల్లో రాజ్యాంగం పరిరక్షణ పాదయాత్ర కొనసాగించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి సుదర్శన్ మాట్లాడుతూ కాంగ్రెస్ దేశ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు జైబాపు,జైభీమ్,జైసంవిధాన్,అనే నినాదంతో పాదయాత్ర ప్రధాన ఉద్దేశమని దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న దమన కాండకు వ్యతిరేకంగా దేశంలో మన ధర్మాన్ని చతుర్వర్న వ్యవస్థను అమలు చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిజర్వేషన్లను కాపాడుకోవడం కోసం బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం కోసం అన్ని వర్గాల



ప్రజలను చైతన్యవంతం చేస్తూ గ్రామ గ్రామాన పాదయాత్ర నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అధ్యక్షుడు కందూరి ఐలయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాగం వెంకటేష్ కర్ణాకర్ శంకర్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వివిధ గ్రామాలలో అబివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక/ అక్బర్ పేట భూంపల్లి సూర్యమేజర్ న్యూస్: మండల పరిధిలోని వివిధ గ్రామాల లో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. చిట్టాపూర్ చౌదరపల్లి గ్రామాల్లో ఎన్ అర్ ఈ జి ఎస్ నిధుల ద్వారా ఒక్కొక్క గ్రామానికి 10 లక్షల రూపాయల సీసీ రోడ్ల పనులను ప్రారంభోత్సవం చేశారు.అనంతరం అక్బర్ పేట మండల కేంద్ర పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 20 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస గౌడ్ మాజీ సర్పంచ్ గుండా శంకర్ మహిళా అధ్యక్షురాలు కూతురు సుమలత కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్తే వెంకటేశం పరశు రాములు, వల్లెపు స్వామి రెడ్డి బాల్ నర్స్ కడవెరుగు రమేష్ బిక్షపతి రాజమల్లు సురేందర్ రెడ్డి వేల్పుల యాదగిరి ముదిరాజ్ నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ అధికారంలో దుబ్బాక అభివృద్ధి జరగలేదు
## ఒప్పుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..

- అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ పార్టీ చెప్పింది నిరూపించిన కొత్త
- ఇప్పటికైనా దుబ్బాక నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ పట్ల ఆలోచన చేయాలి
- ప్రోటోకాల్ రగడ సృష్టించి దుబ్బాక అభివృద్ధిని ఇన్ని రోజులు అడ్డుకున్నది మీరు కాదా? కొత్త ప్రభాకర్ రెడ్డి
- అభివృద్ధికి అందరం కలిసి పనిచేస్తామనడం విడ్డూరం
- ఈ విషయాన్ని మేము ఎప్పుడో చెప్పాం
- ఇప్పటికీ మేల్కొన్నందుకు సంతోషం
- ఎమ్మెల్యేగా ఓడిన దుబ్బాక అభివృద్ధిని మరువని నేత చెరుకు శ్రీనివాసరెడ్డి
- మీరు కలిసి వచ్చిన రాకపోయినా దుబ్బాక అభివృద్ధి చెరుకు శ్రీనివాసరెడ్డి తో సాధ్యం

: దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్



దుబ్బాక/ అక్బర్ పేట భూంపల్లిసూర్య మేజర్ న్యూస్: మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అందులో 9 సంవత్సరాలు ఎంపీగా పనిచేసి ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచి బిఆర్ఎస్ హయాంలో దుబ్బాక అభివృద్ధిలో చాలా వెనుకబడిందని కొత్త ప్రభాకర్ రెడ్డి నేటికీ నిజాన్ని ఒప్పుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. దుబ్బాక అభివృద్ధి మాజీ మంత్రివర్యులు స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి హయాంలో జరిగిందని తరువాత దుబ్బాక లో అభివృద్ధి జరగలేదని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చెప్పింది నిజమైందని తెలిపారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేగా ఓడిన నాటి నుండి గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీలు కమ్యూనిటీ హాల్లు బోరు మోటర్లు విద్యా వ్యవస్థ పటిష్టం ఆరోగ్య సదుపాయాలు మెరుగు పరచడం రైతుల అభివృద్ధి ముఖ్యమంత్రి వద్దకు మంత్రుల వద్దకు పోయి దుబ్బాక అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. అలాంటి నాయకుని పైన ప్రోటోకాల్ పేరుతో రగడ సృష్టించి ఇన్ని రోజులు అభివృద్ధిని అడ్డుకున్నది మీరు కాదా? అని కొత్త ప్రభాకర్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ రోజు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అందరం కలిసి పనిచేద్దామని చెప్పడం విడ్డూరమని తెలిపారు. మీరు కలిసి వచ్చినా రాకపోయినా దుబ్బాక అభివృద్ధి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో సాధ్యమవుతుందని తెలిపారు. ఇప్పటికైనా కొత్త ప్రభాకర్ రెడ్డి మేల్కొన్నందుకు సంతోషమని అలాగే దుబ్బాక నియోజకవర్గం ప్రజలు బిఆర్ఎస్ పార్టీ పట్ల ఆలోచన చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో దుబ్బాక కు రెవెన్యూ డివిజన్ ఔటర్ రింగ్ రోడ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్టేడియం రోడ్లు డెవలప్మెంట్ యూనివర్సిటీ మల్లన్న సాగర్ పిల్ల కాలువల నిర్మాణాలను చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పూర్తిచేసి దుబ్బాక సర్వతో ముఖావృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్ కూడ వెళ్లి డైరెక్టర్ వేల్పుల యాదగిరి ముదిరాజ్ వేల్పుల బాలమల్లు పొట్టేల బాబు పాతూరి బాలా గౌడ్ వేల్పుల నర్సింలు వేల్పుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో శివాజీ మహారాజ్ వర్ధంతి



తూప్రాన్ మేజర్ న్యూస్ : ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి పురస్కరించుకొని తూప్రాన్లోని నర్సాపూర్ చౌరస్తా శివాజీ ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు భూమన్నగరి జానకిరామ్ గౌడ్ నాయకత్వం లో శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దేశం కోసం శివాజీ మహారాజ్ చేసిన అపారమైన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. మరాఠా యోధుడి వారసత్వాన్ని గౌరవిస్తూ అనేక మంది బిజెపి నాయకులు మరియు స్థానిక ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శివాజీ మహారాజ్ దేశానికి చేసిన కృషి, ఆయన నాయకత్వం మరియు న్యాయం మరియు స్వపరిపాలన పట్ల ఆయన అంకిత భావాన్ని వక్తలు హైలైట్ చేశారు. శివాజీ మహారాజ్ ధైర్యం, ఐక్యత మరియు సుపరిపాలన యొక్క ఆదర్శాలను నిలబెట్టడానికి ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ లీడర్ తట్టి విట్టల్ , నరసింహ రెడ్డి ,రామినిగారి మహేష్ గౌడ్ రసమల వెంకట్ నర్సింహా రెడ్డి (ప్రధాన కార్యదర్శి) శరత్ , చి. కార్తీక్ గౌడ్ (టౌన్ వైస్ ప్రెసిడెంట్), ఎ. మధుసూధన్ , (బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు) మన్నె సాయి ,నవీన్ , అశోక్ పాల్గొనడం జరిగింది.

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారుల తనిఖీ



సంగారెడ్డి మెజర్ న్యూస్.: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం, గురువారం నాడు బాల సదనం, శిశు గృహం, సఖి మరియు భరోసా కేంద్రాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ సందర్భంగా బి. రమేష్ మాట్లాడుతూ, పిల్లలకు అన్ని చట్టాలపై అవగాహన ఉండాలని సూచించారు. పిల్లలు క్రమశిక్షణగా ఉండేలా చూడాలని, వారి బాగోగులను ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంతో ముఖ్యమని వివరించారు.విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని, వారు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు న్యాయ సంబంధిత విషయాల్లో ఉచిత న్యాయ సహాయం పొందేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించవచ్చని తెలిపారు.ఈ తనిఖీ సందర్భంగా అధికారులతో పాటు సంబంధిత శాఖల ప్రతినిధులు, సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

## - సదాశివపేటలో అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర (సంఘం శరణం గచ్ఛామి) నాటక ప్రదర్శన జరిగింది. నాటకం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితంలో అనేక ముఖ్యమైన ఘట్టాలను ఈ నాటకంలో వివరించడం జరిగిందని నాటకం నిర్వాహకులను, కళాకారులను అభినందించారు. ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. సామాజిక ఉద్యమ సీనియర్ నాయకులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎం అనంతయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితంలో అనేక అవమానాలు కుల వివక్షతను ఎదుర్కొన్నారని అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేశారని ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి అని కొనియాడారు. అంబేద్కర్ కుల నిర్మూలన కోసం పోరాడారని వారి ఆశయ సాధన కోసం భావజాల వ్యాప్తి కి "సంఘం శరణం గచ్ఛామి" నృత్యరూపకం తో స్ఫూర్తి పొంది ఐక్యంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బీసీ సంఘం జాతీయ కార్యదర్శి బీరయ్య యాదవ్, చింతా సాయి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ మాణిక్, పి అశోక్, పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గోంగులూరు ప్రభు, సీనియర్ న్యాయవాది దర్శన్, సామాజిక ఉద్యమ నాయకులు బాలరాజ్, లక్ష్మయ్య, విజయ రావు, బక్కన్న, రాజు, సంజీవ రావు, చిత్తారి అనంతయ్య, నాటక ఏర్పాటుకు సహకరించిన దాతలు సుదర్శన్, మధుచంద్ర, గొల్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాలు గ్రామాలనుండి సుమారు 500 మంది ఈ నాటకాన్ని వీక్షించారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన టీజిఐఐ

## చైర్ పర్సన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో తాజా మాజీ ఎంపిటీసి ఒగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెంకటాపురం గ్రామం, మార్కండేయ నగర్ కాలనీలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో 11 లక్షల 25 వేలు రూపాయలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, వైస్ చైర్మన్ కంది కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఇమ్రాన్, మాజీ సర్పంచులు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శైలేందర్ రెడ్డి, శివ కుమార్ , యూసుఫ్ బాయ్, మండల నాయకులు నవీన్, సంజీవరెడ్డి, డి.విటల్, అరుణ్, అశోక్, నరేందర్. ప్రేమానందం, హరికాంత్, అప్పి హరి, రాము, మధు తదితరులు పాల్గొన్నారు.

# వెల్టూరు గ్రామంలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం

## - కార్యక్రమాన్ని ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : వెల్టూరు గ్రామం లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిగా హాజరై పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమం, అర్హులైన ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందాలన్నారు. ఈ కార్యక్రమం లో సీడీసీ ఛైర్మెన్ గడీల రాంరెడ్డి, మండల అధ్యక్షులు సిద్దన్న, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సడకుల కుమార్, వైస్ చైర్మన్ కంది కృష్ణ, తహసీల్దార్ సరస్వతి, నాయబ్ తహసీల్దార్ వీరేశం, గ్రామ సెక్రటరీ అనిల్ కూమర్, మార్కేట్ కమిటీ, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, వెల్టూరు ప్రభు, నవీన్, సామెల్, డీలర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, లబ్ధిదారులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాక బస్ డిపోలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమం



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక బస్ డిపోలో దుబ్బాక ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కరుణాకర్ అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మంటలు ఆర్పే విధానం చూపించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఫైర్ స్టేషన్ ఎల్ ఎఫ్ ఓ లక్ష్మన్ ఫైర్ సిబ్బంది. ఆర్టీసీ అధికారి ఎం.రవీందర్ సూపర్ వైజర్ లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు సరికాదు



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం పోలీస్ స్టేషన్ లో ఏబీవీపీ విద్యార్థి నాయకులను గురువారం మందస్తుగా అరెస్టు చేశారు ప్రజాపాలనలో ముందస్తు అరెస్టులు,చలో హ్ సి యూ కార్యక్రమం కి తరలిన విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హ్ సి యూ) భూములను కాపాడేందుకు పోరాడుతున్న విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేయడం దేనికి సంకేతం ఇది విద్యార్థి హక్కులపై దాడి, ఇది అధికార దుర్వినియోగం అని ఏబీవీపీ విద్యార్థి నాయకులు తెలియజేశారు. క్యాంపస్లో 400 ఎకరాల భూమిని ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. అధికార బలంతో,అక్రమ అరెస్టులతో, ప్రకృతిని నాశనం చేయాలని చూస్తే ఊరుకునే పరిస్థితి లేదు, విద్యార్థులపై దమనకాండ ఆపాలి. హ్ సి యూ భూములను రక్షించాలి. విద్యార్థుల గొంతును నొక్కాలని చూస్తే, తెలంగాణలో ఆత్మగౌరవ ఉద్యమం మరింత మిన్నంటుతుంది అని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువత ఏకమై ప్రభుత్వంపై ప్రతిఘటన తప్పదు అని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్ కిరణ్, ఎబివిపి కార్యకర్త భాను ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కుటుంబ కలహాలతో

# యువకుడు ఆత్మహత్య



పాపన్నపేట మేజర్ న్యూస్: కుటుంబ కలహాలతో యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన మంగలి సత్తయ్యకి ఇద్దరు కుమారులు ఉన్నారు.గత కొన్ని రోజులుగా భార్య భర్తల మధ్య సంసార విషయంలో గొడవలు చోటు చేసుకుంటున్నాయి.ఇంట్లో గొడవలతో మనస్తాపం చెందిన మంగలి నరేష్ కుమార్(26) బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.కాసేపటికి గమనించిన స్థానికులు కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారు తలుపులు తీసి చూడగా ఉరి వేసుకుని కనిపించాడు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆహారపు సేఫ్టీ అధికారులు ఎక్కడ



**- మామూళ్ల కు ధోకా లేదు**
**- శుభ్రతను గాలికి వదిలిన హెూటల్ యాజమాన్యాలు**
**- వివరణకు ముఖం చాటేస్తున్న యాజమాన్యాలు**
**- అధికారుల స్పందన కరువు**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తిను బండారాలు , హెూటళ్లు , మార్కెట్లు నాణ్యమైన పదార్థాలు ,భోజనాలు అందించవలసింది పోయి ఇష్టా రీతిగా హెూటళ్లు నడిపించిన, తినుబండారాలు అమ్మినా, పెద్ద పెద్ద హెూర్డింగుల తో అలంకరణ చేస్తూ ప్రజల దృష్టిని మరల్చుకొని పురుగులు ఉన్న ఆహారపు ప్యాకెట్లు అమ్మినా పట్టించుకున్న నాదుడే లేదంటూ సర్వత్రా చర్చనీయాంశగా మారింది.వివరాలలోకి వెళితే జిల్లా కేంద్రంతో పాటు పరిసరప్రాంతాలలో నడిపిస్తున్న హెూటళ్లు,తినుబండారాలు, మార్కెట్లు నాణ్యమైన ఆహారపు పదార్థాలను, శుభ్రమైన భోజనాలు ఇవ్వకుండా అడ్డూ అదుపు లేకుండా నడిపిస్తూ ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్న యాజమాన్యాలకే ఆహారపు సేఫ్టీ అధికారులు వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారులు మామూళ్లకు పాల్పడుతూ ఎక్కడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవంటూ పలువురు మండిపడుతున్నారు. జిల్లాలో ఆహార సేఫ్టీ అధికారులు ఎక్కడా అనే సందేహాలు వెలువడుతున్నాయి.31 డిసెంబర్ 2024 రోజున జిల్లా కేంద్రంలో నేషనల్ మార్ట్ లో పల్లీల పాకెట్ లలో పురుగులు లుకలుకలుగా ఉన్నాయంటూ ,తస్మాత్ జాగ్రత్త...మీద మెరుగులు లోన పురుగులు అంటూ వెలువడిన కథనం అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం దారుణం అంటూ విమర్శలు వెలువడుతున్నాయి.కుకునూర్ పల్లి మండల పరిధిలోని హెూటల్ లో 19 జనవరి 2025 రోజున కుక్కలు నాకుతున్న ప్లేట్లు పట్టించుకొని యాజమాన్యం అంటూ కథనం వెలువడిన విషయం అధికారులకు తెలిసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణం. ఈ నెల 3 న జిల్లా కేంద్రంలోని అక్షయ రెస్టారెంట్ లో బిర్యానీలో పురుగులు ఉన్నాయంటూ కస్టమర్లు హెూటల్ యాజమాన్యం తో గొడవ పడినట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం తో వివరణ కోసం యాజమాన్యాన్ని వివరణ కోరగా ఆయనకు కనీసం చీమ కుట్టినట్లైనా లేదు... ఫుడ్ ఇన్స్పెక్టర్ ను చరవాణి ద్వారా వివరణ కోసం కోరగా స్పందన కరువైంది.జిల్లా కేంద్రం తో పాటు పరిసర ప్రాంతాల్లో ఇంత దారుణ పరిస్థితులు చోటు చేసుకోవడం వల్ల ప్రజలు జంకుతున్నారు.ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు సాఫీగా నిర్వహించాలి
## : రెవెన్యూ అదనపు కలెక్టరు.అబ్దుల్ హమీద్

◆ రైతులు ఇబ్బంది పడకుండా చూడాలి ◆ పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలి ◆ పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాలి ◆ ధాన్యం కొనుగోలు కు ప్రణాళిక సిద్ధం చేయాలి ◆ కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదు-పాయాలు కల్పించాలి ◆ రైతులకు సకాలంలో నగదు అందేలా చూడాలి ◆ కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ రోజుకు ఆ రోజే తరలించేలా చూడాలి ◆ కొనుగోలు వెంటనే జరిగేలా చూడాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : 2024-25 యాసంగి వరి ధాన్యం సేకరణకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా నిర్వహించేందుకు గాను సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జిల్లాలోని అన్ని వరిధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వహకులకు, మండల వ్యవసాయ , వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణా కార్యక్రమం ను గురువారం రోజున సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఏ దశలోనూ ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిందిగా ఆదేశించారు.జిల్లాలో ఈ ఖరీఫ్ లో సుమారు 3.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేయడం జరిగిందనీ మొత్తం దిగుబడి 8,95,000 మెట్రిక్ టన్నుల ధాన్యం, దీనిలో రైతుల అవసరాలు, ఇతరత్రా బహిరంగ కొనుగోళ్ళు పోను 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయుటకై ప్రణాళిక సిద్ధం చేయాలనీ అన్నారు. 4,70,000 మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం మిగతా 30,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సన్న రకం ఉంటుందని తెలిపారు.జిల్లాలో గత సీజను లో వలె 419 కొనుగోళ్ళు కేంద్రాల ద్వారా(ఐ కే పీ-211, పి ఏ సి ఎస్ -202, ఏ ఏం సి -06) ధాన్యం కొనుగోలు చేయబడుతందని అన్ని కొనుగోలు కేంద్రాలలో ప్యాడి క్లీనర్లు, వేయింగ్ స్కేల్, మాయిశ్చర్ మీటర్ ,డ్రైన్ డ్రైయేర్స్ మరియు టార్పాలిన్లు ఖచ్చితంగా అందుబాటులో ఉండి పనిచేయు స్థితిలో ఉండేలా చూసుకోవాలన్నారు. కేంద్ర నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు గల ధాన్యం కొనుగోలు కేంద్రానికి తెచ్చేలా చైతన్యపరచాలన్నారు. త్రాగునీరు,నీడ,ప్యాడి క్లీనర్ల కరెంట్ సదుపాయం ఉంచాలని రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రేడ్-ఎ 2320/ క్వింటాలుకు సాధారణ రకం 2320/క్వింటాలుకు,అలాగే సన్నరకం ధాన్యం కొనుగోళ్ళు కేంద్రాల ద్వారా మద్దతు ధర పొందే రైతులకు ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500/- అదనంగా చెల్లిస్తుందని, సన్నరకం ధాన్యంను (419) కొనుగోళ్ళు కేంద్రాలలో సెపరేట్




కౌంటర్ ద్వారా కొనుగోలు చేయబడుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైనన్నీ బ్యాగులను సమకూర్చాలని జిల్లా పౌర సరఫరా మేనేజర్ ను ఆదేశించారు. ప్రతి రైతుదగ్గరనుండి కొనుగోలు కంటే ముందే రైతుకు సంబందించిన ఆదార్ కార్డు,పట్టాదర్ పాస్ బుక్ మరియు బ్యాంకు పాస్ బుక్ తీసుకోవాలని కొనుగోలుచేసిన వెంటనే ఓ పి ఏం ఎస్ లో ఎంట్రీ చేసి రైతులకుసకాలములో నగదు అందేలా చూడాలని తెలిపారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని ఏరోజు కు ఆ రోజే తరలించేలా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. సన్నరకం దాన్య%శీ% వచ్చిన వెంటనే ఏ ఓ లు, ఏ ఈ ఓ లు నాణ్యతప్రమాణాలని పరిశిలించి టోకెన్ ఇచ్చి కొనుగోలు వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఏప్రిల్ 7 లోపు కొనుగోలు కేంద్రంలో కావాల్సిన కనీస వసతులు ఏర్పాటు చేసుకొని మార్కెటింగ్ డిపార్టుమెంటు ద్వారాకావాల్సిన ఇన్ఫ్రాస్టక్చర్ తీసుకోని కొనుగోలు కేంద్రాలను ప్రారంభిచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.వో జయదేవ్ ఆర్య, డి.యం. సి.యస్.సి ప్రవీణ్, డి.సి.యస్.వో తనుజ, డి.ఏ.వో రాధిక డి.సి.వో నాగమణి, డి.యం.వో నాగరాజు కొనుగోలు కేంద్ర నిర్వహకులు, మండల వ్యవసాయ , వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి
### - గరిమా అగర్వాల్, జిల్లా అదనపు కలెక్టర్



మేజర్ న్యూస్,నంగునూరు: విద్యార్థినుల భద్రతకు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలించి బియ్యం, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తరగతి గదులను తిరిగి పరిశీలించారు. స్నానపు గదులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఎంపీడీవో లక్ష్మప్ప, మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**- ఈ పథకం నిరుపేదల కుటుంబాలకు ఒక వరం...ఎమ్మెల్యే**
**-లబ్ధిదారులు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని వినియోగించుకోవాలి**
**: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



పాపన్నపేట మేజర్ న్యూస్: మండలం కేంద్రాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ పాపన్నపేట మండలానికి సంబందించిన 45 రేషన్ షాపుల గాను 15,556 రేషన్ కార్డులు కలవని దీని ద్వారా 50 వేల 102 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది అన్నారు ఈ పథకం నిరుపేదలకు ఒక వరమ్మన్నారు.. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించాం. అని వివరించారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరు. అనే ఉద్దేశంతో ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం. అని చెప్పారు.ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటాం. అని వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ లబ్ధిదారులు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని వినియోగించుకోవాలని సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తోన్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని, అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి అధికారులు, ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ఘర్ యోజనతోమోడల్ సోలార్ గ్రామం
### : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతోమోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో రెడ్కో జిల్లా మేనేజర్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ఎల్ డి ఎం నరసింహమూర్తి, ఎస్ సి ట్రాన్స్కో శంకర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ%ా% ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం-మోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ కోసం జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు-చేయబడిందన్నారు %ూవీ ా+% క్రింద మార్గదర్శకాలలో వివరించిన విధంగా, మోడల్ సోలార్ విలేజ్ కాంపోనెంట్ను సజావుగా అమలు చేయడానికి జిల్లా స్థాయి కమిటీ చర్చించి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 5,000 మంది పాపులేషన్ ఉన్న గ్రామపంచాయతీని గుర్తించి, ఆ గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ పవర్ ఏర్పాటు చేయడంతో పాటు, వీధిలైట్లు కూడా సోలార్ తో వెలిగే విధంగా చూడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు.ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన అనేది భారతదేశంలోని గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడం





లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ పథకం . ఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 15, 2024న ప్రారంభించారు. ఈ పథకం కింద, గృహాలకు వారి పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీని అందిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగాపూర్ లో సన్న బియ్యం పథకం ప్రారంభించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: మండలంలోని సంగాపూర్ రాయిపల్లి రాయికోడ్ లో గురువారం నాడు నిరుపేదలకు అందిస్తున్న సన్న బియ్యం పథకం రేషన్ షాపుల్లో పంపిణీ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు ప్రారంభించడం జరిగింది అని తెలిపారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి మూడుపూటలా సన్న బియ్యంతో అన్నం పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని శ్రీమంతుడే కాదు ప్రతీ పేదవాడు సన్న బియ్యంతో అన్నం తినాలని ప్రజా ప్రభుత్వం ఈరోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా ఆహార భద్రత చట్టాన్ని సోనియా గాంధీ తీసుకొచ్చారన్నారు అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మండల యూత్ అధ్యక్షుడు విదర్శన్ రెడ్డి,శ్రీ వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, రాజు కురుమ, మండల తహసిల్దార్ శ్రీనివాస్, మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ వర్ధంతి



మేజర్ న్యూస్,నంగునూర్: శివాజీ వర్ధంతి సందర్భంగా గురువారం నంగునూరు మండల కేంద్రంలో వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందు సామ్రాజ్య విస్తరణకు శివాజీ కృషి చేశారని అన్నారు, ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చెలికాని యాదగిరి, అనారాజు నాగ రాజు,రంజిత్, నరేష్,బద్ధుల యాదగిరి, రాజిరెడ్డి,ప్రవీణ్, ప్రసాద్,దేవులపల్లి శ్రీకాంత్, ఉమాకాంత్,భాను తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి

### - సన్న బియ్యంతో పేదల సంతోషం
### : జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీని నిలబెట్టుకున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ములుగు మండల పరిధి లోని అలియాబాద్ ( అడవి మజీద్ ) గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వమని, గతంలో రూ. 5 కిలో బియ్యం ఉన్నదాన్ని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి రూ. 2 లకు బియ్యం ఇచ్చారని తదుపరి కాంగ్రెస్ హయాంలోనే తలసరి నాలుగు కిలోలు ఉన్న బియ్యాన్ని ఆరు కిలోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదీనన్నారు. ఇప్పుడు కూడా సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలు రేషన్ కార్డు ద్వారా అందిస్తున్న సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఆర్ఆర్ రమేష్ రెడ్డి వంటిమామిడి ఏఎంసి చైర్మన్ సయ్యద్ సలీం నర్సంపల్లి మాజీ సర్పంచ్ నర్సంపల్లి మాజీ సర్పంచ్ ఆర్ఆర్ శ్రీధర్ రెడ్డి ములుగు మండల



వివిధ గ్రామాల మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు. తహసిల్దార్ ఆరిఫా ఆర్ ఐ. నర్సింలు, అడవి మజీద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షులు డి.ఆంజనేయులు, మాజీ సర్పంచ్ నయిమోద్దీన్, సీనియర్ నాయకులు పంజాలనర్సింలు, తాజా మాజీ వార్డ్ మెంబర్ రంగాంజనేయులు హైమద్, కాజా పాషా, కొమ్ము మల్లేష్మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైనుల్ అబోద్దిన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరూ తమకు నచ్చిన వివిధ విభాగాలలో ఉపాధి పొందాలనే ఉద్యేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో భాగంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో సంబంధిత కౌంటర్ ద్వారా దరఖాస్తు లను స్వీకరిస్తున్నామని ఎంపీడీఓ షరీఫ్ తెలిపారు, వీటికి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న ఫారం తో పాటు దరఖాస్తుదారుని ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం(క్యాస్ట్ సర్టిఫికెట్),ఆదాయ ధ్రువీకరణ పత్రం(ఇన్కమ్ సర్టిఫికెట్), బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ లు,ఫోటో జత చేసి ఇవ్వాలని సూచించారు.

# తూప్రాన్ మున్సిపల్ కమిషనర్‌కు సి డి ఎం ఏ అవార్డు




తూప్రాన్, మేజర్ న్యూస్: జిల్లాలో ప్రాపర్టీ ట్యాక్స్ అధిక శాతం వసూలు చేయడం వల్ల తూప్రాన్ మున్సిపాలిటీకి అవార్డు వచ్చింది. తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లో అనుకున్న లక్ష్యాన్ని 82.17% సాధించినందుకు గురువారం సి డి ఎం ఏ మేడం శ్రీదేవి చేతుల మీదుగా తూప్రాన్ మున్సిపల్ కమీషనర్ గణేష్ రెడ్డి బెస్ట్ అప్రిషియేషన్ అవార్డ్ అందుకున్నారు. ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో అనునిత్యం అందరిని ఉత్తేజపరుస్తూ ముందుకు సాగించిన మున్సిపల్ మేనేజర్ ఆస రఘువరన్ వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, బిల్ కలెక్టర్లను, కంప్యూటర్ ఆపరేటర్లను మరియు కార్యాలయ సిబ్బందిని అభినందించడం అభినందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇలాగే తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అందరూ కలిసికట్టుగా టీం వర్క్ గా పనిచేసి ప్రాపర్టీ టాక్స్ లు లైసెన్స్ ఫీజులు మొండి బకాయిలను వసూలు చేసినట్లయితే తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుంటుందని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి అన్నారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో అత్యధిక శాతం టాక్స్ వసూల్ అయినట్లు ఆయన తెలిపారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం



రామచంద్రపురం మేజర్ న్యూస్: రామచంద్రాపురం జిల్లా పరిషత్ పాఠశాల 1991-92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బీహెచ్ఈఎల్ శ్రీ శ్రీ పెద్దమ్మ వారి ఆలయంలో కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు, ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం, వారి బాగోగులు తెలుసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, మళ్లీ తరచుగా తామందరం ఇలా మళ్లీ కలుసుకోవాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో కంజర్ల కృష్ణమూర్తి, చంద్రశేఖర్ రెడ్డి, రాజేందర్,సుభాష్, శ్యామ్, మనోహర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, సతీష్, దశరథ్, సుదర్శన్, రాజు, జి శ్రీనివాస్, రాకేష్, దేవా, యాదగిరి, శ్రీనివాస్, వెంకట్రావు, దాసు, కుమార్, బాల చారి , ఆగమయ్య, యాదిరెడ్డి తదితర పూర్వ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వంలో ప్రజలకు రక్షణ లేదు

## : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ




సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగం ను సవరించడం అనే నిర్ణయాన్ని బిజెపి ఉపసంహరించుకోవాలని, రాజ్యాంగం జోలికి రావద్దని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. గురువారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామం నుండి పాదయాత్ర ను ఆయన ప్రారంభించి, రాంపూర్, ఇర్కోడు గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన పాదయాత్ర చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు, మైనార్టీలకు, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలు అన్ని మతాల ప్రజలు సమ న్యాయాన్ని పొందారని, బిజెపి ప్రభుత్వం వర్గ విభేదాలను మత విద్వేషాలను రెచ్చగొడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ మండల శాఖ నాయకులు రాములు, అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ లు సదాశివరెడ్డి, దేవయ్య, మహేందర్ రెడ్డి, కొడాలి మల్లారెడ్డి, నరహరి, నాయకులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ మున్సిపాలిటీగా ఖేడ్




నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపాలిటీకి 2023-24 మరియు 2024-25 ఆర్థిక సంవత్సరమునకు ప్రాపర్టీ టాక్స్ వస్సులలో టార్గెట్ ను చేదించినందుకు ఉత్తమ మున్సిపాలిటీగా ఎంపికైన సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ కి తెలంగాణ మున్సిపల్ డైరెక్టర్ సిడిఎంఏ అవార్డును ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు